ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి

పెద్దపల్లి : నివాళులర్పిస్తున్న అడిషనల్ కలెక్టర్, అధికారులు

గోదావరిఖని : నివాళులర్పిస్తున్న కోరుకంటి చందర్, నాయకులు

మంథని : జయశంకర్ విగ్రహానికి నమస్కరిస్తున్న పుట్ట మధు

పెద్దపల్లి, ఆగస్టు6: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రొఫెసర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని కొనియాడారు.కార్యక్రమంలో టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీష్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జయ శంకర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పురాజ్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు పూదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, సలేం ద్ర రాములు యాదవ్, మేడగొని శ్రీకాంత్ గౌడ్, వెన్నం రవీందర్, పల్లె మధు, ముత్యం లక్ష్మణ్ గౌడ్, కుక్క మనోజ్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

ఓదెల, ఆగస్టు 6: ఓదెలలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో, రెవెన్యూ కార్యాలయం, గ్రామాల్లో జీపీ కార్యాలయాల వద్ద సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ యాకన్న, డీటీ అనిల్కుమార్, ఆర్ఐ రమేశ్, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాగవెల్లి శ్రీమన్నారాయణ, దేవరకొండ శ్రీనివాస్, ఈశ్వర్, సత్యనారాయణ, రమేశ్చారి, లక్ష్మణాచారి, వెంకటేశ్వర్లు, సంతోష్, శంకర్, రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, ఆగస్టు 6 : మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు జయ శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ మధుసూదన్రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ శోభాశంకర్, మేనేజర్ అలీమోద్దీన్, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శ్రీవాణీ కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శాంక, ప్రిన్సిపల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ఆధ్యాపక బృందం తదితరులున్నారు.

జూలపల్లి, ఆగస్టు 6 : జూలపల్లిలోని రెవెన్యూ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు జయశంకర్ చిత్రపటంపై పూలు చల్లి నివాళులర్పించారు. పెద్దాపూర్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. వేర్వేరు కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి శంకర్, తాసిల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో పద్మజ, ఏపీవో అనిల్రెడ్డి, ఏపీవో సదానందం, బీఆర్ఎస్ నాయకులు తొగరు శ్రీనివాస్, సంకెండ్ల లక్ష్మణ్, మద్దెల నరేశ్, గడ్డమీద శ్రీనివాస్, ఉయ్యాల వెంకటేశ్, బుర్ర మహేశ్, శ్రీకాంత్, గుండు మహేశ్ పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 6: ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి బొద్దుల గంగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య, ఎంపీడీవో శ్రీనివాస్గౌడ్, ఎంపీవో ఎండీ ఫయాజ్, పీవో రమేశ్ బాబు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మారం,ఆగస్టు6: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జయశంకర్ ఫొటోకు పూలమాల వేసి నివాళుర్పించారు. ఎంపీడీవో ఐ ప్రేమ్ కుమార్, తహసీల్దార్ రజిత, ఎంపీవో రమేశ్,నంది మేడారం పీహెచ్సీ డాక్టర్ సుస్మిత,ఆర్ఐ-1 వరలక్ష్మీ,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,నాయకులు పాల్గొన్నారు. స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి వేడుకలను సంఘం అధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్ అధ్వర్యంలో స్వర్ణకారులు నిర్వహించిన నివాళి అర్పించారు.

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 6: జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్, నూనే రాజేశం, చంద్రకళ, మంద భాస్కర్, చిలువేరు సుధాకర్, లలిత ఠాకూర్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, ఏపీవో మంజుల, మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్యగౌడ్, నూనేటి సంపత్, నాయకులు గాజనవేన సదయ్య, మాదాసి సతీశ్, మునీర్. విశ్వకర్మ సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

గోదావరిఖని, ఆగస్టు 6: పట్టణంలోని స్వతంత్రచౌక్లో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ జయ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మేయర్ బంగి అనిల్కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, గన్ముకుల మహాలక్ష్మీ, తిరుపతి, పెద్దపల్లి తేజస్విని ప్రకాశ్, పొన్నం విద్యా, లక్ష్మణ్గౌడ్, ముస్తఫా, జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, బులియన్ అసోసియేషన్ అధ్యక్షుడు గుగ్గిల రవీంద్రచారి, కార్పొరేషన్ ఏరియా అధ్యక్ష, కార్యదర్శి కొండపర్తి నరహరి, కట్ట నగేశ్ కుమార్, నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, కట్ట శ్రీధర్ చారి, శ్రీరామోజు జగన్, గాలిపెల్లి రమేశ్ ఉన్నారు.

కోల్సిటీ, ఆగస్టు 6:జయశంకర్ సార్ జయంతి సందర్భంగా టీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో గాంధీనగర్లోని ఎండీహెచ్డబ్ల్యుఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆశ్రమ పిల్లలకు అన్నదానం చేశారు. రాష్ట్ర కన్వీనర్ పోకల నాగయ్య, జిల్లా అధ్యక్షుడు ఆవుల రాజేశ్, తాయుద్దీన్, తిరుపతి రెడ్డి, కేశవరెడ్డి, రాజిరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు రాజయ్య పాల్గొన్నారు.

యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 6: ఆర్జీ-2 ఏరియాలో జీఎం సూర్యనారాయణ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ కార్యదర్శి రవీందర్, ఓసీపీ-3 పీఓ మధుసూదన్, ఎస్వోటు జీఎం రంగారెడ్డి, డీజీఎం ధనుంజయ, అనిల్కుమార్, సర్వే అధికారి నర్సింగరావు, ఫైనాన్స్ అదికారి తిరుపతి రెడ్డి, ఐటీ మేనేజర్ నారాయణ, పిట్ సెక్రెటరీ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి, ఆగస్టు 6:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో శైలజ, ఎంపీవో ఉమేశ్, ఏపీవో లక్ష్మ ణ్, శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ షరీఫ్, కవిత, సీవో సత్యం, సిబ్బంది పాల్గొన్నారు. సెంటినరీకాలనీ ప్రగతి పాఠశాలలో నివాళులర్పించారు. కరస్పాండెంట్ కేశవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని రూరల్, ఆగస్టు6: మల్లెపల్లిలోని మంథని డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పరిశయ్య సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ముత్తారం, ఆగస్టు 6: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సూపరింటెండెంట్ రామకృష్ణ, పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలతో ముందుకెళ్తాం...

మంథని, ఆగస్టు 6: ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి, ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజగృహలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక బొక్కల వాగు వంతెనపై జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. స్వ రాష్ట్ర ఏర్పాటు కోసం చేపట్టిన ఉద్యమానికి జయశంకర్ సర్ ఊపిరి పోస్తే, ప్రజా యుద్ధనౌక గద్దరన్న ప్రజా చైతన్యం కోసం పని చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్గౌడ్, తగరం శంకర్లాల్, బత్తుల సత్యనారాయణ, మాచిడి రాజుగౌడ్, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, కనవేన శ్రీనివాస్, మంథని లక్ష్మణ్, వెల్పుల గట్టయ్య, ఆడిచర్ల సమ్మయ్య పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి వేడుకలు

మంథని, ఆగస్టు 6: జయశంకర్ సర్ జయంతి వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు పలు కుల, రాజకీయ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రమేష్, సీనియర్ అధ్యాపకులు నవీన్, స్వామి పాల్గొన్నారు.

గోదావరిఖని, ఆగస్టు 6: గోదావరిఖనిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ కార్పొరేటర్లు బాదె అంజలి, పాముకుంట్ల భాస్కర్, నాయకులు వడ్డెపల్లి శంకర్, నారాయణదాసు మారుతి, చల్లగురుగుల మొగిళి, బొడ్డు రవీందర్, పిల్లి రమేశ్, నూతి తిరుపతి, ఇనుముల సత్యం, మేతుకు దేవరాజ్, సట్టు శ్రీనివాస్, ఈదునూరి శ్రీకాంత్, తోకల రమేశ్, ముద్దసాని సంధ్యారెడ్డి, రమాదేవి, జడ్సన్, కిరణ్, కనకరాజ్, రాముచ చింటూ, రాజేష్, ఓదెలు, రాములు, వెంకటేశ్ ఉన్నారు.

రామగిరి, ఆగస్టు 6: సింగరేణి ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఎస్ఓటు జీఎం రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ ప్రతినిధి రవికు మార్, అధికారులు చంద్రశేఖర్, రవీందర్రెడ్డి, జనార్ధన్రెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమిషనరేట్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

ఫర్టిలైజర్సిటీ, ఆగస్టు 6: ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుక మంగళవారం రామగుండం పోలీసు కమిషనరేట్లో జరిగింది. అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఇక్కడ స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో అశోక్కుమార్, పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, సంధ్య, మనోజ్కుమార్, సీపీఓ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పర్యటన

ధర్మారం,ఆగస్టు6: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం సందర్శించారు. నంది మేడారంలోని నంది పంప్హౌస్ డెలివరి సిస్టర్న్లను సందర్శించి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాల ఎత్తిపోతల గురించి తెలుసుకున్నారు. చామనపల్లి గ్రామాన్ని సందర్శించగా నంది రిజర్వాయర్ బ్యాక్ వాటర్తో పాటు వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వరదతో ఏటా ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు విన్నవించారు. ఈ నెల 15 తర్వాత కలెక్టర్తో మాట్లాడి ముంపు గ్రామం గురించి చేపట్టాల్సిన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. పెర్కపల్లిలో వైద్య శిబిరాన్ని సందర్శించారు. పత్తిపాకలో ఇటీవల కటికనపల్లి నరేశ్, ఎండీ రాజ్ మహ్మద్ మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించారు.

దివ్యాంగుడికి ల్యాప్ టాప్ అందజేత

మండలంలోని చింతలపల్లికి చెందిన దివ్యాంగుడు మహేశ్కు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల్యాప్ టాప్ను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టి అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, పార్టి నాయకులు పాల్గొన్నారు.

ధాన్యానికి బోనస్ చెల్లిస్తాం

జూలపల్లి, ఆగస్టు 6 : వానా కాలం పంటకు వరికి క్వింటాల్కు రూ. 5 వందల చొప్పుల కచ్చితంగా బోనస్ చెల్లిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగంగా మొక్కలు నాటారు. ఆ తర్వాత 112 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్రావు, మాజీ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహంయాదవ్, మండల ప్రత్యేకాధికారి శంకర్, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్రెడ్డి, ఏపీవో సదానందం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎలిగేడు, ఆగస్టు 6 : ఎలిగేడులో ఎమ్మెల్యే విజయరమణా రావు మంగళవారం 78 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ప్రభుత్వం వైద్య ఖర్చులు అందించి ఆదుకుంటుందని తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ స్వర్ణ, అధికారులు పాల్గొన్నారు.

రామగుండంను బిజినెస్ హబ్గా తీర్చిదిద్దుతా

కోల్సిటీ, ఆగస్టు 6: రామగుండం నగరాన్ని బిజినెస్, మెడికల్ హబ్గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ఠాకూర్ తెలిపారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు రూ.80 లక్షలతో పదహారు డివిజన్లలో ఒక్కో డివిజన్లో రూ.5 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం గోదావరిఖని రమేశ్ నగర్లో ఆయన శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు ముస్తఫా, మహంకాళి స్వామి, పాతపెల్లి లక్ష్మి, ధరణి స్వరూప, మున్సిపల్ ఈఈ రామన్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఓదెల, ఆగస్టు 6: మడక గ్రామానికి చెందిన నేదురు రాజకొమురయ్య(51) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ అశోక్రెడ్డి తెలిపారు. ఈ నెల 4న ఇంట్లో పురుగుల మందు తాగగా, కుటుంబ సభ్యులు కరీంనగర్ దవాఖానకు తరలించి చికిత్స జరిపిస్తుండగా మంగళవారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. రాజకొమురయ్య టైర్ పంక్షర్ షాపు నడుపుతూ జీవిస్తున్నాడు. షాపు సరిగా నడవక, కుమారుని పెండ్లికి చేసిన అప్పులు వల్ల ఆర్థిక పరిస్థితితో సతమతమవుతూ మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. .

అనారోగ్యంతో మహిళ ...

సుల్తానాబాద్ రూరల్, ఆగస్టు 6: సుద్దాలకు చెందిన అల్లాడి శ్రీలత(47) అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీలత-శ్రీనివాస్రావు దంపతులకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. భర్త 20 ఏళ్ల క్రితమే మరణించగా కొడుకులు ఇద్దరు హైదరాబాద్లో ఉద్యోగాలు చేసుకుంటు ఉంటున్నారు. శ్రీలత ఒంటరిగా ఇంటి వద్దనే ఉంటు పొలం పనులను చూసుకుంటుంది. గత కొంత కాలంగా అనారోగ్యతో బాధపడుతున్నది. పలు వైద్యశాలల్లో చూపించిన నయం కాలేదు. దీంతో సోమవారం రాత్రి గ్రామంలోని తన బంధువులతో మాట్లాడి ఇంటికి వెళ్లింది. తెల్లవారి తలుపులు తీయకపోవడంతో ఇరుగు పొరుగు, బంధువులు వచ్చి తలుపులను కొట్టగా తీయకపోవడంతో వెనుక నుంచి చూడగా ఫ్యాన్కు చీరతో ఉరి వేసుకుని కనిపించింది. తలుపులను పగుల గొట్టి వెళ్లి చూసే సరికి అప్పటికే ఆమె చనిపోయింది. కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఉరి వేసుకొని యువకుడు..

మంథని రూరల్, ఆగస్టు 6: మండలంలోని గుమునూరు గ్రామంలో బండారి రాజ్ కుమార్(22)అనే యువకుడు మంగళవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రాజ్ కుమార్ సోమవారం మంథనిలో త్రినేత్రి ఆన్లైన్ సెంటర్లో ఫోన్ పే చేసి, డబ్బులు అడిగాడు. అనుమానంతో ఆన్లైన్ సెంటర్ నిర్వాహకుడు తన ఫోన్ పే చెక్ చేయగా డబ్బులు రాలేదు, అంతకు ముందు రోజు ఇదే సెంటర్కు వచ్చిన రాజ్కుమార్ డబ్బులు తీసుకు వెళ్లినట్లు గుర్తించిన షాపు నిర్వాహకుడు రాజ్కుమార్ ఫోన్ గుంజుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం తెల్లవారుజామున 5గంటలకు ఇంట్లో ఉరి వేసుకొని రాజ్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మంథని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో సింగరేణి సోలార్ లైటింగ్

రామగిరి, ఆగస్టు 6: సింగరేణి ఆర్జీ-3 పరిధిలోని పలు గ్రామాలకు త్వరలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయనుంది. ఓసీపీ-1 విస్తరణ ప్రాజెక్టులో భాగంగా 2021 మార్చిన సెంటినరీకాలనీలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అప్పటి ప్రజాప్రతినిధులు సూచనల మేరకు ఓసీపీ-1 యాజమాన్యం తరపున రెమిడేషన్ ప్లాన్ కింద సోలార్ లైట్లు కేటాయించారు. రత్నాపూర్కు 15, పన్నూరుకు 15, నాగపల్లికి 15, జూలపల్లికి 10, ముల్కలపల్లికి 10 చొప్పున, ఇతర ప్రాంతాలలో 81 లైట్లకు రూ.24.30 లక్షల నిధులతో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఓసీపీ-1 పీఓ, రేమిడేషన్ ప్లాన్ చైర్మన్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కిషన్ ఈ పనులు పర్యవేక్షిస్తున్నారు. సోలార్ లైట్ల మంజూరుపై పల్లె ప్రతిమ పీవీ రావు, అల్లం పద్మ తిరుపతి, కొండవేన ఓదెలు, బొల్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

వృత్తి విద్యా అభివృద్ధిపై అవగాహన

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 6 : విద్యార్థులు వృత్తి విద్య కోర్సులను అభ్యసించి ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర కో-ఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని శ్రేయ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉన్నత విద్య, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్కాలర్షిప్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ..

మంథని, ఆగస్టు 6: పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. పోచమ్మవాడలోని కడియాల శేఖర్, బోయినిపేటలోని పోతరవేణి శంకరమ్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుం బాలను పరామర్శించారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ఫర్టిలైజర్సిటీ, ఆగస్టు 6: జనగామలో న్యాయవాదులు గద్దల అమృతరావు, కవితలపై అక్కడి పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ మంగళవారం గోదావరిఖని న్యాయవాదులు విధులను బహిష్కరించారు. దురుసుగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, ప్రధానకార్యదిర్శి జవ్వాజి శ్రీనివాస్లు డిమాండ్ చేశారు.

సిరి చికిత్సకు రూ. 52వేల సాయం

జ్యోతినగర్, ఆగస్టు 6: ఎన్టీపీసీ పట్టణ పరిధిలోని జంగాలపల్లికి చెందిన కూనారపు పోశం వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె కూనారపు సిరికి రెండు కిడ్నీలు పాడయ్యాయి. వైద్య చికిత్సకు దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. గోదావరిఖని విఠల్నగర్కు చెందిన పిడుగు సతీశ్, రామగుండం ఏఆర్ కానిస్టేబుల్ కటుకు నాగయ్య, ట్రస్ట్ చైర్మన్ ప్రవీణ్లు తమ వాట్సాప్ గ్రూప్ మిత్రబృందం సహకారంతో పొగుచేసిన రూ. 52వేలను మంగళవారం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కిడ్నీలు ఫెయిల్ అయినా ఆత్మ స్థైర్యంతో ఇంటి వద్దనే ఉంటూ ఇటీవల విడుద లైన ఇంటర్ ఫలితాల్లో కళాశాల టాపర్గా నిలిచిన సిరికి భవిష్యత్ ఉండాలని దాతలు పేర్కొన్నారు. ఇక్కడ హెడ్కానిస్టేబుల్ రాజేందర్, పర్ష సదా నందం, శేఖర్, మహేందర్, రమేశ్, శ్రీనివాసులు ఉన్నారు.

'నాకు న్యాయం చేయండి'

ముత్తారం, ఆగస్టు 6: భార్య తనను వదిలి పిల్లలతో వెళ్లిపోయిందని, పిల్లలను తనకు అప్పగించి న్యాయం చేయాలని ఖమ్మంపల్లికి చెందిన ఏరువ రవీందర్ కోరారు. మంగళవారం విలేకరులతో తన గోడు వెల్లబోసుకున్నాడు. గత 14 ఏళ్ల క్రితం తనకు కవితతో వివాహమైందని, తమకు ఇద్దరు ఆడ పిల్లలున్నారని తెలిపారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో తన భార్య గతంలో కేసు పెట్టిందని, ఆ కేసులో జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. తన భార్య కవిత ఆమె తప్పు తెలుసుకొని తనపై పెట్టిన కేసును విత్ డ్రా చేసుకుందని మళ్లీ ఇప్పుడు మనస్పర్థాలు రావడంతో పిల్లలతో సహా బ్యాంక్ లో ఉన్న డబ్బులతో వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తన పిల్లలను తనకు అప్పగించాలని వేడుకున్నాడు . దీనిపై ముత్తారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఆయన తల్లి రామమ్మ ఉన్నారు.

కార్యవర్గం

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 6: వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ వేల్పుల సురేందర్, ప్రధాన కార్యదర్శిగా దాసరి రమేశ్నను ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు సురేశ్, శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా సమ్మయ్య, సదయ్య, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా జావిద్, ప్రణయ్, శ్రీవిష్ణు, కోశాధికారిగా శైలజ, కార్యవర్గ సభ్యులుగా సౌజన్య, కుమార స్వామి, కవితలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడారు. పీఈటీల సమస్యలు, హక్కుల సధనకు సంఘం శక్తి వంచనలేకుండ కృషి చేస్తోందని హామీ ఇచ్చారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 6: తమ ప్రమేయం లేకుండానే రెవెన్యూ అధికారులు మా భూమిని వేరే వాళ